
ప్రజాపక్ష
జిల్లా అనుబంధం
కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 13 నవంబరు, 2026 | పేజీలు : 08

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అమలు



వివరాలు మెయిన్‌లో...

భూముల రీసర్వే ప్రక్రియలో వేగం పెంచాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతము గా, పకడ్బందీగా పూర్తి పారదర్శకతతో,నిర్దేశిత గడువులోగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ,ఆర్డీవోలు,మండల తహశీల్దార్లు,భూ సర్వే శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రీసర్వే పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రీసర్వే చేపట్టాల్సిన మొత్తం భూమి విస్తీర్ణం ఎన్ని ఎకరాలు ఉంది, ఇప్పటివరకు ఎన్ని ఎకరాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేశారు,ఇంకా ఎన్ని ఎకరాల్లో సర్వే నిర్వహించాల్సి ఉందనే వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి మండలంలో ఇప్పటివరకు సాధించిన పురోగతి, మిగిలి ఉన్న సర్వే పనులు, వాటిని పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభూముల రీసర్వే ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకొని క్షేత్రస్థాయిలో పనుల వేగం పెంచాలని సూచించారు. రీసర్వేకు సంబంధించి ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించే భూరి సర్వే ప్రక్రియలో కచ్చితంగా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పనులను త్వరితగతిన డిసెంబర్ మొదటి వారంలోగా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని,అదనపు కలెక్టర్, ఆర్డీఓలు, మండల తహశీల్దార్లు,భూ సర్వే శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా సర్వే పూర్తయిన విస్తీర్ణం,ఇంకా పెండింగ్‌లో ఉన్న భూముల వివరాలను ప్రతి రోజు ఎప్పటికప్పుడు సమీక్షించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా జిల్లాలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని,లేనియెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ,జగిత్యాల ఆర్డీఓమధుసూదన్,కోరుట్ల ఆర్డీఓజీవాకర్ రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీఓ నరసింహారావు,తదితరులు ఉన్నారు.

విస్తృతంగా ఐఆర్‌సిఎస్ సేవా కార్యక్రమాలు

సభ్యత్వ నమోదులో వేగం పెంచాలి
ఇండియన్ రెడ్‌క్రాస్ అధ్యక్షురాలు,
కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ జిల్లాలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేయాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఆర్‌సీఎస్ సభ్యులు జిల్లాలో ఒక ప్రణాళిక ప్రకారం సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఐఆర్‌సీఎస్ కార్యాలయం, నూతన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, సభ్యత్వ నమోదు తదితర కార్యక్రమాలను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చైర్మన్ గూడూరి రవీందర్, వైస్ చైర్మన్ ప్రయాకరావు వేణుకుమార్, సెక్రటరీ సీహెచ్ సంతోష్ కుమార్, సలహాదారు ఈవీ శ్రీనివాస్ రావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు పీవీ సంజీవరెడ్డి, కోశాధికారి చంద్రగిరి శ్రీధర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం.అజయ్ బాబు, ఏ.శివప్రసాద్, కె.బాబు, సిహెచ్ శ్రీనివాస్, దేవదాస్, అరుణ, రాజు, సురేంద్ర బాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై రైతులకు సమాచారం ఇవ్వాలి

భూముల రీసర్వేపై రైతులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను గురువారం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ చేపడుతున్న బృందం భూముల వివరాలను ఖచ్చితత్వంతో సేకరించాలని రైతులకు భూముల రీ సర్వేపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల సమక్షంలో సర్వే చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి శ్రీనివాస్, ఇన్‌చార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్‌కు అధికారం పోయిందనే ఆక్రోశం



ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా?
బిఆర్ఎస్ పాలనపై ఎమెల్యే సవాల్

ప్రజాపక్షం/నిర్మల్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్‌పైబిజెపిశాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.అధికారం కోల్పోయిన బాధతోనే కెటిఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్లబిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన నాయకులు ఇప్పుడు ప్రజలకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటో కెటిఆర్‌ప్రజలకు వివరించాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని ఆరోపించారు.ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ప్రయోజనాలు అందించలేని ప్రాజెక్టుల గురించి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ప్రభుత్వ పాలనా నిర్ణయాలు, ధరణి వ్యవస్థలో చోటు చేసుకున్న సమస్యలపై కెటిఆర్‌బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. దమ్ము, ధైర్యం ఉంటే ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం కావాలని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన నిర్ణయాలు, వాటి ఫలితాలు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, నష్టాలపై తాము అన్ని అంశాలను చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కెటిఆర్ చేస్తున్న విమర్శలకు గత ప్రభుత్వ పాలనా రికార్డులే సమాధానం చెప్పాలని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలకు బాధ్యత వహించకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీలపై విమర్శలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. బిఆర్ఎస్ పాలనపై ప్రజలకు అనేక ప్రశ్నలు ఉన్నాయని, వాటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకులపై ఉందని వ్యాఖ్యానించారు.

రెండు దశాబ్దాల సేవకు దక్కని గుర్తింపు

ఉపాధి పథకానికి వెన్నెముకగా నిలుస్తున్న క్షేత్ర సిబ్బంది
ప్రభుత్వాలు మారుతున్నా తీరని సమస్యలు.. ఉద్యోగ భద్రత కరువు



ప్రజాపక్షం/జైనూర్: గ్రామీణ పేదల బతుకులకు ఆసరాగా నిలిచే ఉపాధి పథకం విజయవంతం కావడానికి క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాల్లో కనీస భరోసా కొరవడింది. రెండు దశాబ్దాలుగా పథకం అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న తమకు శాశ్వత ఉద్యోగ భద్రత, కనీస వేతనం కల్పించాలని జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కూలీల నమీకరణే పెను సవాలు

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులపై ఆధారపడిన కూలీలు చేసిన పనికి నిర్ణీత గడువులోగా వేతనాలు జమ కాకపోవడం తీవ్ర ప్రభావం చూపుతోంది. రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసినా డబ్బులు సకాలంలో రాకపోవడంతో కూలీల్లో పనిపై ఆసక్తి సన్నగిల్లుతోంది. దీంతో వారిని మళ్లీ పనులకు ఒప్పించి రప్పించడం ఫీల్డ్ అసిస్టెంట్లకు కత్తి మీద సాములా

2లో

నాణ్యతా ప్రమాణాల్లో మందమర్రి ఏరియా ముందంజ

ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ



ప్రజాపక్షం / మందమర్రి: బొగ్గు నాణ్యతా ప్రమాణాలు, ఉత్పత్తి, డిస్పాచ్ రంగాల్లో మందమర్రి ఏరియా ముందంజలో ఉండటం గర్వకారణమని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం మందమర్రి ఏరియాలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి నాయకత్వంలో సింగరేణి దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా కొనసాగుతోందన్నారు. సమష్టి కృషితోనే తాజాగా ఒకేరోజు మూడు రేకుల ద్వారా సుమారు 13 వేల టన్నుల బొగ్గును డిస్పాచ్ చేయడం విశేషమన్నారు. ఈ నెల 12 నుండి 18 వరకు నాణ్యతే ప్రగతికి ప్రమాణికం.. దాని పరిరక్షణ అందరి బాధ్యత" నినాదంతో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ నాణ్యతను కాపాడుతూ పంద శాతం ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ టు జిఎం జి.ఎల్. ప్రసాద్, డిజిఎం పర్సనల్ సి.హెచ్. అశోక్, ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఒఎఐ వైస్ ప్రెసిడెంట్ రవి, క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, సి.వి. రమణ, సృజనగీతిక, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పారదర్శకంగా భూముల రీ సర్వే

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలోని 85 గ్రామాల్లో చేపట్టిన భూ సర్వే పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని, సంబంధిత రైతుల సమక్షంలోనే భూముల సర్వే చేపట్టి, హద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. రీ సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని,నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు,ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్,సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులు ధైర్యంగా ఉండాలి

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని కోమన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో సబ్‌డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ఆడపిల్లల భద్రత, మహిళల రక్షణకు షీ టీం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావలని షీ టీం కానిస్టేబుళ్లు విష్ణోష్, సుఖన్య సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు ఎక్కడైనా వేధింపులు, ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారమందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112తో పాటు 8712659795 కు సమాచారమందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసానిచ్చారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, ఒటిపిలు పంచుకోవద్దని సూచించారు. ఆత్మవిశ్వాసం, నిర్భయత్వం, మనోధైర్యంతో విద్యనభ్యసిస్తూ తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎఎస్ఐసుశీల్‌కుమార్, ఉపసర్పంచ్ ప్రవీన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు సత్యనారాయణ, లక్ష్మీ , విద్యార్థులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామం నుంచి హైకోర్టు వరకు..

న్యాయవాదిగా నిఖిల్



ప్రజాపక్షం / కౌటాల: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం మోగడ్ ధగడ్ గ్రామానికి చెందిన యేలేకర్ నిఖిల్ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సమక్షంలో ప్రమాణం చేసి న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టారు. మారుమూల గ్రామం నుంచి న్యాయవాదిగా ఎదగడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిఖిల్ కౌటాలలోని ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో పదో తరగతి, హన్మకొండలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 2021లో టిజి లాసెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ లాలో కన్వీనర్ కోటాలో సీటు పొందారు. 2026లో న్యాయవిద్య పూర్తి చేసి, అనంతరం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులై న్యాయవాదిగా అర్హత సాధించారు. నిఖిల్ తండ్రి యేలేకర్ దిలీప్ వ్యవసాయం చేస్తూనే ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించేలా తన కుమారుడు న్యాయవాదిగా ఎదగాలని ఆయన ఆశించారు. తండ్రి ఆశయాన్ని నిఖిల్ నెరవేర్చడంతో కుటుంబ సభ్యులు, తల్లి శాలు తాయి ఆనందం వ్యక్తం చేశారు. నిఖిల్ విజయం గ్రామీణ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు: కలెక్టర్ హరిత



ప్రజాపక్షం / ఆసిఫాబాద్: జిల్లాలో అర్హులైన ప్రతి పేదవారికి చేయూత పింఛన్లు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేయూత పింఛన్ల కోసం 9,466 దరఖాస్తులు రాగా 8,540 మందిని అర్హులుగా గుర్తించామని, మిగతా దరఖాస్తులను పరిశీలిస్తున్నామని వివరించారు. సమాజంలోని అత్యంత బలహీనవర్గాలను రక్షించేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందని, దీనివల్ల ప్రజావాణిలో పింఛన్ల కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్య తగ్గుతుందని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ చేయూత పింఛన్ల మంజూరీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు. దివ్యాంగులు, వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఆర్థిక భద్రతతో జీవించేందుకు ఈ పథకం ఎంతో ఆసరాగా నిలుస్తుందని చెప్పారు. లబ్ధిదారులు పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్లే అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, డిపిఎం రామకృష్ణ, ఎంపిడిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలే సాగు

ప్రజాపక్షం/సారంగపూర్ : యాసంగి సీజన్‌లో సాగునీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆసం రవి సూచించారు.నీటి వసతి అందుబాటులో లేకుండా ఎక్కువ నీరు అవసరమయ్యే వరి పంటను సాగు చేస్తే చివరి దశలో పంట ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.సారంగపూర్ మండల పరిధిలోని బోరిగాం గ్రామంలో సాగునీటి కొరతతో ఎండిపోయిన వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి ఆసం రవి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నీరందక దెబ్బతిన్న పంటలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని సూచించారు.రానున్న యాసంగి సీజన్‌లో జొన్న, శనగ, నువ్వులు,కుసుమ,పెసలు,మినుములు,పొద్దుతిరుగుడు, సజ్జతో పాటు వివిధ రకాల కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ పంటలకు తక్కువ నీరు అవసరమవుతుందని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని వివరించారు.సాగునీటి పరిస్థితిని అంచనా వేయకుండా వరి సాగు చేపడితే పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకుండా పోయే అవకాశం ఉందన్నారు.రైతులు కేవలం పంటల సాగుపైనే కాకుండా పెట్టుబడి, నీటి లభ్యత, పంట చేతికొచ్చే అవకాశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే సాగునీరు అందక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని డీఏఓ భరోసా ఇచ్చారు. పంట నష్టం జరిగిన అర్హులైన రైతుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బొబ్బిలి శ్రీనివాస్,వార్డు సభ్యుడు మీరా రాజు,రైతులు కొప్పుల లింగం,వంగ నారాయణ రెడ్డి,వంగ రాజా రెడ్డి,రాములు,వ్యవసాయ విస్తరణ అధికారి ఉమేష్,తదితరులు పాల్గొన్నారు.

రెండు దశాబ్దాల సేవకు దక్కని గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

మారింది. వేతనాల కోసం కూలీలు నిలదీస్తున్న సందర్భాల్లో వారికి నచ్చజెబుతూ, పథకం కొనసాగింపునకు సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు.

వెట్టిచాకిరీ బతుకులు.. చాలీచాలని వేతనాలు:ఆత్రం రవీందర్ , ఫీల్డ్ అసిస్టెంట్ జైనూర్

గత 20 ఏళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో గ్రామీణ ఉపాధి పనులకు పర్యవేక్షకులుగా ఉంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాల్లో ఆశించిన ప్రగతి కానరావడం లేదు. ఉదయంనుంచే ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా సాంకేతిక హాజరు నమోదు, పనుల కేటాయింపు, క్షేత్ర పర్యవేక్షణ వంటి బరువైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బాధ్యతలు కొండంత ఉన్నా, చేతికందే ప్రతిఫలం మాత్రం గోరంతేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వాలు స్పందించి న్యాయం చేయాలి:ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్రం రాజు ఫీల్డ్ అసిస్టెంట్ జైనూర్

ఉపాధి హామీ పథకం లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరం. ఫీల్డ్ అసిస్టెంట్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి. ప్రతినెలా ఒకటో తేదీనే గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలి. అలాగే కూలీల కష్టార్జితాన్ని సకాలంలో వారి ఖాతాల్లో జమ చేసి ఉపాధి పనులను కాపాడాలి.

గుండ్లపల్లి -పాత్తూర్ రోడ్డు పనులు

ప్రజాపక్షం / గన్నేరువరం : గుండ్లపల్లిపాత్తూర్ మార్గంలో నిలిచిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టిపిసిసిఎస్‌సిసెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గునుకుల కొండాపూర్ సమీపంలో రోడ్డు నిర్మాణ పనులను రోడ్లు, భవనాల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్టర్ గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ ఉత్సాహంగా పనులను పునఃప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రజలకు త్వరితగతిన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మొక్కలకు నిప్పు పెడుతున్న వారిపై చర్యలు

ప్రజాపక్షం/ముత్తారం : రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను కొందరు ఉద్దేశపూర్వకంగా తగలబెడుతున్నారని, దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులతో లక్షలు వెచ్చించి నర్సరీలలో మొక్కలను పెంచి, ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డు పక్కన నాటితే కొందరు కావాలనే నిప్పంటించి వాటిని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా,గత మూడు నెలల క్రితం గ్రామంలోని స్మశాన వాటికలో నాటిన మామిడి మొక్కలను కూడా దుండగులు తగలబెట్టారని, అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పందించి, మొక్కలకు నిప్పు పెడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా హరిత సంపదను కాపాడాలని సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి కోరారు.

బిసిగురుకులంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఘనారంభం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్‌బిసిబాలుర గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి అండర్17 క్రీడా పోటీలకు ఘనంగా శ్రీకారం చుట్టారు.జిల్లాలోని వివిధ జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు అథ్లెటిక్స్‌తో పాటు పలు క్రీడాంశాల్లో తమ ప్రతిభను చాటేందుకు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుల్తానాబాద్ సబ్ ఇన్స్‌పెక్టర్ చంద్రకుమార్ క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హెన్రీ, వైస్ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్,డిప్యూటీ వార్డెన్ ప్రమోద్ కుమార్,ఉపాధ్యాయులు,జిల్లాలోని వివిధ గురుకుల పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి.

కంచే చేను మేసింది.. సింగరేణి ఆస్తులకే కన్నం!

ప్రజాపక్షం/శ్రీరాంపూర్: అక్కున చేర్చుకుని ఉపాధి కల్పించి, కుటుంబానికి అండగా నిలుస్తున్న సింగరేణి సంస్థ ఆస్తులకే కన్నం వేశాడో రక్షణ విభాగం ఉద్యోగి. సంస్థ సంపదను కంటికి రెప్పలా కాపాడాల్సిన శ్రీరాంపూర్ ఏరియా ఎస్ అండ్ పిసి విభాగానికి చెందిన ఒక జమేదార్ స్థాయి ఉద్యోగి, స్వయంగా సంస్థ సామగ్రిని తస్కరించి సొంత అవసరాలకు వాడుకున్నారనే ఆరోపణలు ఇప్పుడు సంచలనం రేపుతున్నాయి. కిందిస్థాయి సెక్యూరిటీ గార్డులతో నిబద్ధతతో పనిచేయించి సంస్థ ఆస్తులను రక్షించాల్సిన సదరు ఉద్యోగి, అందుకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సింగరేణికి చెందిన విలువైన సిమెంటు, రేకులు, పైపులు వంటి నిర్మాణ సామగ్రిని గుట్టుచప్పుడు కాకుండా బయటకు తరలించి, మంచిర్యాలలోని తన సొంత ఇంటి పక్కన షెడ్డు నిర్మాణానికి ఉపయోగించినట్లు కార్మిక వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.

కార్మికులపై ప్రతాపం.. అక్రమార్కులపై మౌనం!

సంస్థలో పనిచేసే సాధారణ కార్మికులు తెలిసో, తెలియకో చిన్నపాటి వస్తువులను బయటకు తీసుకెళ్తే వెంటనే కఠినంగా వ్యవహరిస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు. కానీ ఆస్తుల పరిరక్షణ బాధ్యతల్లో ఉన్న ఉద్యోగే స్వయంగా సామగ్రిని తరలించుకుపోతే ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. ఒకే కుటుంబం.. ఒకే లక్ష్యం.. ఒకే గమ్యం అనే నినాదంతో నడిచే సింగరేణిలో సామాన్య కార్మికులకు ఒక నిబంధన, పైస్థాయి సిబ్బందికి మరో నిబంధన వర్తిస్తుందా అనే వాదన బలంగా వినిపిస్తోంది. సంస్థ ఆస్తుల పరిరక్షణలో కొందరు ఉద్యోగులే అక్రమాలకు పాల్పడుతున్నారని పలు కథనాలు వెలువడుతున్నా, ఉన్నతాధికారుల నుంచి కఠిన చర్యలు కొరవడటంపై కిందిస్థాయి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంస్థ మనుగడ, అభివృద్ధిని దెబ్బతీసేలా సొంత ఇంటికే కన్నం వేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని కోరుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే మిగతా సిబ్బందిలో క్రమశిక్షణ, జవాబుదారీతనం పెరుగుతుందని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంపై భాగంగా ఎంపినిధుల నుంచి మంజూరైన 5 లక్షలతో నూతన గ్రంథాలయ భవనానికి గురువారం సర్పంచ్ బైకన్ జమున శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన మాజీ ఎంపి రాజ్యసభ సభ్యులు కెఆర్.సురేష్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలివేరి భూమేష్, కార్యదర్శి నవీన్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన కొత్తూర్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని హాసకొత్తూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మంద ప్రతిభ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు గురువారం పిడిమాధురి తెలిపారు. ఈనెల 13 నుండి మూడు రోజుల పాటు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరపున ప్రతిభ పాల్గొంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభను పాఠశాలలో హెచ్ఎం అరుణశ్రీ, ఉపాధ్యాయులు సన్మానించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వనిత



ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవల నియమితులైన కాముని వనితకు ఏఐసీసీ అధ్యక్షురాలు అల్కాలాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణక్క గురువారం హైదరాబాద్ గాంధీభవన్‌లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాముని వనిత అల్కాలాంబ, స్వర్ణక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడుసంగీతం శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రాములు



ప్రజాపక్షం/నస్పూర్: వానాకాలం 2026–27 సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు ఆదేశించారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల హెచ్ఒడిలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన సూచనలను ప్రతి పిపిసి హెచ్ఒడి అమలు చేయాలన్నారు. పిపిఎస్ఎపి రిజిస్ట్రేషన్ ప్రక్రియను జాప్యం లేకుండా పూర్తి చేయాలని, నిర్దేశించిన 16 ప్రశ్నలకు సంబంధించిన వివరాల నమోదును త్వరితగతిన ముగించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, డిపిఎం, మెప్మా పిడి, ఇంచార్జి జిల్లా సహకార అధికారి, డిసిఎంఎస్ మేనేజర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బొగ్గు నాణ్యతలో రాజీపడొద్దు

ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్



ప్రజాపక్షం / శ్రీరాంపూర్: పోటీ మార్కెట్లో సింగరేణి తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే బొగ్గు నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. గురువారం జిఎం కార్యాలయంలో క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించి బొగ్గు నాణ్యత వారోత్సవాలు2026ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నాణ్యతా లోపాల వల్ల సంస్థ ఏటా రూ. 400 కోట్లు నష్టపోతోందని, ఒప్పందాల ప్రకారం బొగ్గు అందించకపోతే భారీ జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు సంస్థల పోటీని తట్టుకునేందుకు నాణ్యమైన బొగ్గు సరఫరా ఒక్కటే మార్గమన్నారు. ఈ నెల 12 నుండి 16 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024–25 గ్రేడ్ సంతృప్తితో మొదటి స్థానంలో నిలిచిన శ్రీరాంపూర్, 2025–26లో రెండో స్థానానికి పరిమితమైందని, సమన్వయంతో పనిచేసి తిరిగి మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, ఒఎస్డి కృష్ణ ప్రసాద్, డిజిఎంలు అనిల్ కుమార్, రాజన్న, క్వాలిటీ ఇన్చార్జి శ్రీధర్ రావు, అధికారులు సత్యనారాయణ, హనుమాన్ గౌడ్, నర్సింగరావు, చంద్రశేఖర్, క్రాంతి కుమార్, పిట్ సెక్రటరీ సందీప్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు రూ.30 వేల గౌరవ వేతనం

ప్రభుత్వానికి సాయిరెడ్డి విజ్ఞప్తి

ప్రజాపక్షం/ఆర్మూర్ : గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సర్పంచ్‌లకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని సర్పంచ్‌లు కోరుతున్నారు. సర్పంచ్‌లకు నెలకు రూ.30 వేల గౌరవ వేతనం చెల్లించటంతో పాటు కోటి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సాయిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచ్‌లకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో చిన్న పని జరిగినా, పెద్ద సమస్య ఎదురైనా ప్రజలు ముందుగా సర్పంచ్‌నే ఆశ్రయిస్తున్నారని, ప్రజల అవసరాలు తీర్చేందుకు సర్పంచ్‌లు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని పేర్కొంటున్నారు.గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారులు, అత్యవసర సేవలు ఇలా ప్రతి అంశంలో సర్పంచ్‌లు బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. ఇన్ని బాధ్యతలు నిర్వరిస్తున్నప్పటికీ సర్పంచ్‌లకు తగిన ఆర్థిక భరోసా లేకపోవటం బాధాకరమన్నారు. గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచ్‌ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకోవలని, నెలకు 30 వేల గౌరవ వేతనం కోటి ప్రమాద బీమా, స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ



ప్రజాపక్షం / గన్నేరువరం : కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి శత్రు నాయక్, మానకొండూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ గన్నేరువరం మండలంలోని గ్రోమోర్, డీసీఎంఎస్ సెంటర్లను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు ఎరువుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎఇఒ వంశీకృష్ణ, సాయికుమార్ పాల్గొన్నారు.

సర్వే విభాగానికి సాంకేతిక సరికొత్త హంగులు

ప్రజాపక్షం / మందమర్రి: గనుల నిర్వహణలో సర్వే విభాగం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ విభాగానికి అత్యాధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలోని సర్వే విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైఎండ్ కంప్యూటర్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మైనింగ్ కార్యకలాపాలకు కీలకమైన సర్వే విభాగాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేసే దిశగా యాజమాన్యం చర్యలు చేపట్టిందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఉత్పాదకత, పని సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కెకెఒసిపి ప్రాజెక్టు ఆఫీసర్ రాంబాబు, డిజిఎం (సర్వే) ముఖ్య దేశాయ్, ఐటి మేనేజర్ రవి, జూనియర్ సర్వే అధికారులు నరేష్, సదానందం పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ధ్వంసం హేయమైన చర్య

ప్రజాపక్షం / శ్రీరాంపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చింతగుంట గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్ చారి ఖండించారు. గురువారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ సూచనలతో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాలజ్ఞాన కర్త, సంఘ సంస్కర్త అయిన వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేయడం హిందువుల మనోభావాలను గాయపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, దేవాలయాలు, విగ్రహాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నర్సింహాచారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తెలికుంట్ల రాజాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపర్తి రామ్మోహన్ చారి, చేల్లోజు సుగుణాకర్, కొత్తూరి రాజమౌళి, వసంతుల గురవయ్య పాల్గొన్నారు.

కల్తీ ఆహారం విక్రయిస్తున్న హోటల్స్‌ను సీజ్ చేయాలి

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ జిల్లాలోని కొన్ని హోటళ్లలో నాణ్యత లేని, కల్తీ ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి రోహిత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే సంబంధిత హోటల్‌లో తనిఖీలు నిర్వహించి, ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని, కల్తీ ఆహారం విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత హోటల్‌ను తక్షణమే సీజ్ చేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఎఐవైఎఫ్ నగర సమితి వైపున కోరారు. ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చెంచల మురళి, నగర సహాయ కార్యదర్శి జువ్వాజి తిరుపతి,రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మానేరు విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లిలో ఈనెల 13 నుంచి 15 వరకు జరగనున్న 12వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థల విద్యార్థి ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ గురువారం తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం.అశ్విత్ తేజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. క్రీడల్లో రాణించినవారు అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. విద్యా సంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి, ప్రిన్సిపల్ సరితా రెడ్డి, పీఈటీ అఖిలాష ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అశ్విత్ తేజను అభినందించారు.

పశువులకు నట్టల నివారణ వ్యాక్సినేషన్

ప్రజాపక్షం/నేరడిగొండ: పాడి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని పశువైద్య అధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ అన్నారు. గురువారం నేరడిగొండ మండలం బొండిడి గ్రామంలో సర్పంచ్ రాథోడ్ సునీత ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదుపాయాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు వ్యవసాయంపై ట్రైనింగ్

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ డివిజన్ (బోథ్, సొనల, బజార్‌హత్నూర్, నేరడిగొండ) నుండి 41 మంది గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయం కెపాసిటీ బిల్డింగ్ 3 రోజులు (1111 2026 to 13112026) ఎన్‌పిహెచ్‌ఎమ్, హైదరాబాద్ వారు వ్యవసాయ శాఖ తెలంగాణ సహకారంతో నిర్వహించిన ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కిహాజరుఅవ్వడంజరిగింది. రైతులకు బయోచార్, జీవన ఎరువుల తయారీ, ప్రకృతి వ్యవసాయం ఇతర అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/లోకేశ్వరం: కనకాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నీరడి సాగర భర్త చిన్ని కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్‌పి చైర్మన్, బిఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు లోలం శ్యాంసుందర్ పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో లోకేశ్వరం మండల బిఆర్ఎస్ కన్వీనర్ కరిపే శ్యాంసుందర్,మాజీ వైస్ ఎంపిపి సాయన్న జోహర్‌పూర్ మాజీ సర్పంచ్ దిగంబర్,బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్,ఓరగంటి బాబన్న,ఇర్ల గణేష్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

ప్రజాపక్షం/నేరడిగొండ: విద్యార్థుల ప్రాథమిక స్థాయి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారిణి మాధవీలత సూచించారు. గురువారం నేరడిగొండ మండలంలోని పలు పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ అమలు తీరు, మధ్యాహ్న భోజనం మెనూ నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఇఒ భూమారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చేయూత నూతన పెన్షన్ల పంపిణీ



ప్రజాపక్షం/బోథ్: బోథ్ మండల కేంద్రంలో గురువారం చేయూత పథకం కింద నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 552 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. గత ఏడు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తూ, ప్రతి అధికారి వద్దకు, ప్రతి ప్రజాప్రతినిధి వద్దకు వెళ్లి దరఖాస్తులు అందజేస్తూ తమ సమస్యను విన్నవించుకున్న పేద ప్రజల నిరీక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరదించిందని బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్,సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఎన్నో ఏళ్లుగా పెన్షన్లకోసంఎదురుచూసిన వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు నిరాశ నిస్పృహలకు గురయ్యారని తెలిపారు. అలాంటి వారికి ప్రజా ప్రభుత్వం చేయూతనిస్తూ పెద్ద ఎత్తుననూతన పెన్షన్లుమంజూరు చేయడం అభినందనీయమని అన్నారు.రానున్న రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఇంకా ఎవరైనా అర్హులకు పెన్షన్ మంజూరు కాకపోతే వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్, ఉపసర్పంచ్ విజయలక్ష్మి ,నన్నీ రెడ్డి తదితరులు,పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

తానూర్ పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/తానూర్: విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించి, భవిష్యత్తు విద్యా అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రాంతం 19 ఆధ్వర్యంలో తానూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు వాడేకర్ లక్ష్మణ్, అనిల్ దుగ్గే పాల్గొని వ్యక్తిత్వ వికాసం,సంభాషణా నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు, లక్ష్య సాధనపై సూచనలు అందించారు. పదో తరగతి అనంతరం ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్,ఐటిఐ తదితర కోర్సులను తమ ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా ఎంచుకోవాలని సూచించారు.ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా సహకారం అందించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు



ప్రజాపక్షం/ఖానాపూర్: నల్లగొండ పట్టణంలో ఈ నెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు జరగనున్నాయని ,15వ తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని,ఈ మహాసభలను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం నాయకులు కోరారు.వారు మాట్లాడుతూ రైతు సంఘం 1936లో ఏర్పడి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రైతులను ఐక్యం చేసి,పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో ముఖ్యపాత్ర పోషించింది. నేటికీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతోంది.ఈ మహాసభల బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యురాలు బృందా కరత్, సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోక్ ధావళే, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజూ కృష్ణన్, మాజీ ఎమ్మెల్యే, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తీగల సాగర్,తదితరులు పాల్గొంటారని,గురువారం ఖానాపూర్‌లో మహాసభ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగిల్ల నర్సయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాకూర్ తిరుపతి,దుర్గం నూతన్ కుమార్,కేపీపీఎస్ జిల్లా నాయకులు కుక్కరికారుల వెంకటేష్, అడ్వకేట్,తెలంగాణ బిడిఅండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ ఖానాపూర్ మండల కన్వీనర్ మహమ్మద్ రియాసత్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు నలిమెల రాజేష్ పాల్గొన్నారు.

నిర్మల్ ఐఎమ్ఎ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎమ్ఎ) (భారత వైద్య సంఘం) నిర్మల్ శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక IMA ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐఎమ్ఎ అధ్యక్షుడుడాక్టర్ వి. విజయకుమార్ హాజరయ్యారు.తొలుత జ్యోతి ప్రజ్వలన గావించుకొని,ఐఎమ్ఎ ప్రార్థన,ప్రతిజ్ఞ నిర్వహించారు. తర్వాత నూతనంగా ఎన్నుకోబడిన స్థానిక నిర్మల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ జి. రమేష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు,మహిళ ప్రతినిధి డాక్టర్ అనిత రామకృష్ణ, కోశాధికారి కావేటి శ్రీకాంత్ మరియు ఇతర కార్యవర్గ సభ్యుల తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైన పవిత్రమైన వృత్తి అని ఇటువంటి వృత్తి పైన కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని వారిని వైద్యులు ఐక్యతతో,మరింత అంకిత భావం తో వైద్య సేవలు అందిస్తూ జవాబు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ప్రజలకు వైద్యులకు మధ్య సత్సంబంధం తో ప్రేమ ఆప్యాయత అనురాగాలు వెల్లివిరిసినప్పుడే రోగులకు చికిత్సలు సమర్థవంతంగా అంది ప్రజారోగ్యం మెరుగవుతుందని పేర్కొన్నారు.తర్వాత విచ్చేసిన అతిథులకు ప్రత్యేక సన్మానం మరియు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ కు రాష్ట్ర ప్రత్యేక ప్రశంస పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ రాష్ట్ర నాయకులు డాక్టర్ సంజీవ్ కుమార్ యాదవ్ ,డాక్టర్ సిహెచ్ జగన్మోహనరావు ,డాక్టర్ టీవీ శ్రీనివాస్,డాక్టర్ రామ్ కిరణ్ ,డాక్టర్ యు.రామకృష్ణ ,డాక్టర్ అప్పల చక్రధారి ,డిఎమ్‌హెచ్ఒ డాక్టర్‌రాజేందర్, డిసిఒబిఎస్‌డాక్టర్ కాశీనాథ్ , డాక్టర్ మురళి ధరు, డాక్టర్ ప్రమోద్, డా. వేణు గోపాలకృష్ణ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మెట్పల్లి ప్రభాకర్ రావు , డాక్టర్ సురేష్, డాక్టర్ రమణ గౌడ్, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ సుధీర్ , డాక్టర్ మహేష్ , డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ,డాక్టర్ స్వర్ణ రెడ్డి,డాక్టర్ ఆకుల విశాల్,డాక్టర్ జీవన్ రావు,డిఎం అండ్ డాక్టర్ రాజేందర్ డి సి హెచ్ డాక్టర్ కాశీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలను వేధిస్తే సహించేది లేదు

ప్రజాపక్షం/మావల: రుణాల వసూళ్ల పేరుతో రైతు కుటుంబాలను వేధిస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు విజ్ఞగిరి నారాయణ అన్నారు. గురువారం చాందా(టీ) గ్రామంలో బ్యాంకు అధికారుల వేధింపులకు గురవుతున్న రైతు కుటుంబాలను పరామర్శించి, అనంతరం గ్రామ పంచాయతీ ఎదుట నిరసన చేపట్టారు. కరువుతో దిగుబడి తగ్గిన వేళ ఆస్తులు జప్తు చేస్తామని బ్యాంకు అధికారులు బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. వేధింపులు ఆపకపోతే మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అఖిలేష్, కోరెడ్డి ప్రవీణ్, దాసరి రమేష్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహనకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: విద్యార్థులు, యువ ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో 009 నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ ఆర్డీఒ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి దేవిదాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు పాల్గొనాలని, విజేతలకు ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ పోటీలు నేటి ఉదయం 11 గంటలకు నిర్మల్‌లోని భాగ్యనగర్ నారాయణహైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు,పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎంపికైన విద్యార్థులను సకాలంలో పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బిజెపి ఎండోమెంట్ సెల్ కో-కన్వీనర్‌గా గణేష్ నియామకం

ప్రజాపక్షం /ఖానాపూర్ : నిర్మల్ జిల్లా బిజెపి ఎండోమెంట్ సెల్ జిల్లా కోకన్వీనర్‌గా ఖానాపూర్ పట్టణానికి చెందిన రాగం గణేష్‌ను నియమించడం జరిగింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు ఆదేశాల మేరకు,బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్,ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్ కందుల హరీష్, రాగం గణేష్‌ను కోకన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకంపై పార్టీ శ్రేణులు, నాయకులు రాగం గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఖానాపూర్ పట్టణంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రాగం గణేష్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాగం గణేష్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి, ఎండోమెంట్ సెల్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, దేవాలయాలు,ధార్మిక సంస్థలకు సంబంధించిన అంశాల్లో పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.జిల్లాలో ఎండోమెంట్ సెల్‌ను మరింత బలోపేతం చేసి, క్షేత్ర స్థాయిలో పార్టీని బలపరిచేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగం చేపట్టాలి

ప్రజాపక్షం/వాంకిడి: భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే పంటలకు అవసరమైన ఎరువులను వినియోగించాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్ సూచించారు. గురువారం వాంకిడి మండలం సామెల గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ (కెబిఎ) కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకునే విధానాన్ని రైతులకు వివరించారు. అధికంగా ఎరువులు వాడకుండా నేలలోని పోషక విలువలకు అనుగుణంగా ఎరువులు వేయాలన్నారు. యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే జొన్న, పెసర, మినుములు, శనగ పంటలతో పాటు వివిధ రకాల కూరగాయలను సాగు చేయాలని కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామెల గ్రామ రైతులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

ప్రజాపక్షం/రామగిరి ఃగురువారం సింగరేణి రామగుండం3 ఏరియాలో(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు లోని ఓసిపి1 ఉపరితల గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుండి నడుస్తున్న పనులను పరిశీలించారు.వారికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్డియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు స్వాగతం పలికారు. నిర్దేశించిన ఓ.బి,బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని,బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని,భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వోటు జియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, జె.రాజశేఖర్, వకీల్ పల్లి గని ఏజెంట్ నెహ్రూ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు జ్ఞాన సంబంధం, ప్రకాష్, ఐ ఇ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య,మేనేజర్ రావుల పాపయ్య,ఏరియా సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్,సర్వే అధికారులు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీ సమస్యకు సర్పంచ్ చొరవతో పరిష్కారం

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో తలెత్తిన పైపులైన్ లీకేజీ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టించారు.పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీరు వృథా కాకుండా, గ్రామ ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందితో యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేయిస్తున్నారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ప్రజా పక్షం/బీరుపూర్ ఃజగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని కొల్వాయి గ్రామం లోని శ్రీ కోదండ రామాలయం నూతన కార్యవర్గ సభ్యులు ఆలయ చైర్మన్ గుండ సురేష్, వైస్ చైర్మన్ శ్రీరాముల మురళి అర్చకులు మర్యాద పూర్వకంగా కలిసి తీర్థ ప్రసాదాలు అందజేశారు,కొల్వాయి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పెద్దగౌడ్.పొన్నం లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.జగిత్యాల నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు.అటవీ అనుమతుల వల్ల రోల్లవాగు ప్రాజెక్ట్ కొంత అలస్యం అవుతుంది అని అన్నారు.రాష్ట్ర,డిల్లీ స్తాయి అటవీ అధికారులు ను కలిసి వినతి చేయటం జరిగింది అని అన్నారు.రైతుల కోసం ఈరోజు రోల్ల వాగు గేట్లు ఎత్తి పంటలు ఎండకుండా నీళ్లు అందిస్తామని అన్నారు.

నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం ఎస్ఓ-2 జి.ఎం

ప్రజాపక్షం/రామగిరి ఃసింగరేణి వ్యాప్తంగా నవంబర్ 12 నుండి 18వ తేది వరకు నిర్వహిస్తున్నా బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం రామగుండం3 ఏరియా ఎస్వోటు జియం యం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి నాణ్యత పథకాన్ని ఆవిష్కరించారు. తదుపరి సింగరేణి సంస్థ ఉద్యోగులందరికీ అవగాహన కల్పించడం కోసం ముద్రించిన గోడ పత్రికలు,కరపత్రాలు ఆవిష్కరించారు. తదుపరి ఉద్యోగులందరం కలిసికట్టుగా బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని,తద్వారా సంస్థ, తెలంగాణ రాష్ట్ర, దేశపురోభివృద్ధికి ఇతోధికంగా పాటుపడతామని అందుకు కంకణ బద్ధులమవుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఇంతో ఉందని,నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణీయుడు తన వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని



అన్నారు. అప్పుడే వినియోగదారులకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించటం సాధ్యమవుతుందని తెలియజేశారు.నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు,విభాగాలలో సంబంధిత విభాగపతులు నాణ్యత వారోత్సవాలను ప్రారంభించి ఉద్యోగులందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళీ కృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మీ నారాయణ,నాణ్యత విభాగపతి యండి.ఆసీఫ్ యాసిన్,విభాగధిపతులు సి.జె.నురేఖ,అఫ్సర్ పాషా,ఐలయ్య,రాజా రవి చరణ్,ప్రశాంత్ జీవన్,యండి.ఆసీఫ్,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తా

-ప్రజాపక్షం/నుల్తానాబాద్ ఃభారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా ఓజ్జ సతీష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ల ఆనంద్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కరే సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు, పల్లె సదానందం,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోర మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు చిటవేని సదయ్యలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఓజ్జ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు అంకిత భావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ, కార్యకర్తలతో కలిసి ప్రజాసేవకు అంకితమవుతానని ఆయన స్పష్టం చేశారు.చివరగా తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ,పార్టీ అభివృద్ధి కోసం నిశ్రమిస్తానని ఓజ్జ సతీష్ యాదవ్ పేర్కొన్నారు.



ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

ప్రజాపక్షం/గొల్లపల్లి ఃతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిరుపేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం సాకారం చేస్తోంది. ఈ పథకం కింద జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఉమేరా నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తవడంతో గురువారం గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉమేరా మాట్లాడుతూ తమ సొంత ఇంటి కలను నిజం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిలువ నీడలేని నిరుపేదలను అక్కున చేర్చుకుని, వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న



కాంగ్రెస్ పార్టీకి తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్, ఉప సర్పంచ్ తడవేణి నరేష్,వార్డు సభ్యులు కంకణాల వెంకన్న,గ్రామ కార్యదర్శి తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు నట్ట ఎల్లయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుళ్ల అజయ్,నట్ట చందు,అప్పర,నట్ట చంద్రయ్య, ఎండీ అమీర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్ పట్టణానికి చెందిన కల్లెడ కృష్ణ ఇటివల మృతి చెందారు. ప్రభుత్వ పాఠశాలలో 200203 విద్యా సంవత్సరంలో కృష్ణతో కలిసి పదవతరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు కృష్ణ కూతురు ఉజ్వల పేరు మీద 30వేల రుపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి బాండును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహాయ హస్తం ఫౌండేషన్ పేరుతో మిత్రులందరం కలిసి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు, ఇందులో బాగంగా కృష్ణ కూతురు పేరు మీద నగదు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మిత్రుని కుటుంబానికి చేతనైన సహాయం చేస్తామని అన్నారు.ఈ సహాయ హస్తం సభ్యులు పాల్గొన్నారు.



రైతులకు కరువు సహాయం అందించాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎకరానికి ఐదువేల రూపాయల కరువు భత్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కొండర మేష్‌గౌడ్ కోరారు.కరువును ఎదుర్కొంటున్న రైతులకు పరిస్థితులను ఆర్థం చేసుకుని వారికి తక్షణమే సహాయం అందేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నట్టుగా మీడియా ప్రకటన విడుదల చేశారు.అందరికి అన్నం పెట్టే రైతులను ఆదుకోవాలని సానుకూలంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా కొండర మేష్‌గౌడ్ తెలిపారు.

గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరి అరెస్ట్

వైన్ షాపుల్లో దొంగతనాల గుట్టురట్టు

ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరిని వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ గుడి సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ఎస్. ప్రేమానందం సిబ్బందితో కలిసి నిఘా ఏర్పాటు చేసి, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బానోత్ సురేష్ (33), జగిత్యాల జిల్లాకు చెందిన రాంపెల్లి మహేందర్ (28)లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 160 గ్రాముల గంజాయి, హోండా డియో స్కూటీ, రెండు మొబైల్ ఫోన్లు, రూ.400 నగదు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వేములవాడ, కరీంనగర్, సిద్ధిపేట, భువనగిరి, కాజీపేట ప్రాంతాల్లోని పలు వైన్ షాపుల దొంగతనాల్లో నిందితుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కరీంనగర్ విఘ్నేశ్వర వైన్స్‌కు సంబంధించిన 72 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన ఎస్సై ప్రేమానందం, కానిస్టేబుళ్లు ఇమ్రాన్, నరేందర్‌తో పాటు ఇతర సిబ్బందిని సీఐ వీర ప్రసాద్ అభినందించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ వీర ప్రసాద్ హెచ్చరించారు.

సాయి లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/నుల్తానాబాద్ ఃశ్రీ సాయి లారీ అసోసియేషన్ ఎన్నికలు గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని లారీ అసోసియేషన్ భవనం వల్ల సాగాయి.అసోసియేషన్ లో 73 మంది సభ్యులు ఓటర్లుగా ఉండగా వారిలో 69 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.నూతన అధ్యక్షుడిగా పల్లెర్ల సంపత్, ప్రధాన కార్యదర్శిగా బోయిరి రాకేష్ కుమార్,జాయింట్ సెక్రటరీగా తోట సంపత్, ఉపాధ్యక్షుడిగా ఎండీ మొహీజ్, కోశాధికారిగా ఒర్రె అజయ్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ,లారీ యజమానుల సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఎన్నికైన నాయకులు సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అసోసియేషన్ అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తామని హామీ ఇచ్చారు.

కల్వచర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/రామగిరి ఃరామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గొల్లపల్లెలో గురువారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.వైస్ చైర్మన్ చిందం తిరుపతి,ఏఓ శ్రీకాంత్,ఏఈఓ అరవింద్,సింగిల్ విండో డైరెక్టర్లు,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు,రైతులు,హమాలీలు,సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ గుడి కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్, గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున గంగమ్మ గుడి & పార్క్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా సోమనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఓరగంటి లక్ష్మణ్,పెండం శంకర్,ప్రధాన కార్యదర్శిగా దాసరి నవీన్, కోశాధికారిగా అనుపురం నాగేశ్వర్ గౌడ్, సభ్యులుగా చంద్రగంటి రవీందర్,కొక్కు గంగారెడ్డి,చందనగిరి నరేందర్,సిరికొండ రాజేష్ లను ఎన్నుకున్నారు.గ్రామ పెద్దలు, నాయకులు కమిటీ కార్యవర్గ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ నాగిరెడ్డి,సాయిరెడ్డి,గ్రామ సేవాసమితి అధ్యక్షులు ప్రతాపరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు,గ్రామ నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

రైతుల విజ్ఞప్తికి స్పందన

రోల్లవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తి చివరి ఆయకట్టుకు నీటి విడుదల



ప్రజాపక్షం/బీర్పూర్ ః బీర్పూర్ మండలంలోని రోల్లవాగు ప్రాజెక్టు గేట్లను ఎత్తి వరి పంట పొలాలకు నీటిని విడుదల చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ప్రజా పక్షం న్యూస్ జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని చివరి ఆయకట్టు రైతుల వరి పంటలకు చివరి తడి నీరు అందించాలని మండల నాయకులు, రైతులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. రైతుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టు వరకు వరి పంటలకు చివరి తడి నీరు అందించాలని ఆదేశించారు.ఈరోజు రోల్లవాగు ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు. రైతుల ఇబ్బందులను గుర్తించి, వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి పంటలకు చివరి తడి నీరు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బీర్పూర్ మండల రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు,పీఏసీఎస్ చైర్మన్ కొల్వాయి నవీన్ రావు,బీర్ పూర్ గ్రామ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ ఏనుగంటి జితేందర్,కృష్ణ రావు,సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజుగోపాల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్,ఇరిగేషన్ అధికారులు,మండల సర్పంచులు,మండల నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థులు సమాజానికి సేవ చేయాలి

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు బి.కిరణ్ కుమార్

ప్రజాపక్షం / రామడుగు ఃఃన్యాయ విద్యార్థులు తమకు లభించే విస్తృత అవకాశాలను అందిపుచ్చుకొని సమాజానికి సేవ చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు, అడ్వకేట్ బి.కిరణ్ కుమార్ అన్నారు. కిమ్స్ కాలేజ్ ఆఫ్ లాలో నూతన విద్యార్థుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో న్యాయ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాద వృత్తిలో న్యాయవాదుల సహకారంతో ముందుకు సాగాలని, పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, ప్రజల్లో న్యాయ విద్యపై అవగాహన పెంచడం, నైతిక విలువలను పాటించడం విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్ డా.పెరియాల రవీందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ అవకాశాలను అందించడమే కిమ్స్ విద్యా సంస్థల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాకేత్ రామా రావు, కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ డా.పి.నవీన్ కుమార్, అధ్యాపకులు వెంకటస్వామి, కాశయ్య, కేశవ్, వంశీకృష్ణ పాల్గొన్నారు.



భోజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

ఎడమల భోజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/గొల్లపల్లి ఃఃజగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శంకర్రావుపేట గ్రామానికి చెందిన ఎడమల భోజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం గ్రామ యువకులు ఘనంగా సేవాభావంతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువత ఉత్సాహంగా పాల్గొని, సుమారు 25 మంది రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎడమల భోజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని హంగూ ఆర్భాటాలకు పోకుండా సమాజానికి ఉపయోగపడేలా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయాలనే సదుద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం మహాదానం అని ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ : అనంతరం భోజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని శంకర్రావుపేట, మల్లన్నపేట, వెంగళాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోలి గంగారెడ్డి (శంకర్రావుపేట), సిద్దెంకి మల్లారెడ్డి (మల్లన్నపేట),రాంరెడ్డి (వెంగళాపూర్), నల్లూరి శోభన్ ((శ్రీరాములపల్లి),ఉప సర్పంచ్‌లు రంజిత్ రెడ్డి,తిరుపతి,యూత్ నాయకులు అవారి చందు,గుర్రం మల్లారెడ్డి,కిషోర్ రెడ్డి,గోలి శశి, సరసని హన్మారెడ్డి,గాజుల మల్లారెడ్డి, ఉల్లెంగుల మొగిలి, లవన్,రఘుపతి,తదితరులు పాల్గొని భోజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవంబర్ 17న సిపిఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు



ప్రజాపక్షం/ధర్మపురి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు గురువారం ధర్మపురి తహశీల్దార్ కార్యాలయంతోపాటు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులు,ఉపాధ్యాయులకు సామూహిక సెలవు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బండారి రాజు, ప్రధాన కార్యదర్శి సొందారికారి రాజేష్, జిల్లా నాయకులు బండారి సతీష్, సందుపట్ల రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్,మహేష్,రాజశేఖర్,సమత,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

వూట్కూరి సత్యనారాయణ రెడ్డి

ప్రజాపక్షం/గొల్లపల్లి ఃఃగొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో వరి కోతలు ముమ్మరంగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ సీనియర్ నాయకులు వూట్కూరి సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించుకునే సమయంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా ప్రతి గ్రామంలో అందుబాటులో ఉండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలనికోరారు.కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు,తూకం యంత్రాలు,తేమ శాతం కొలిచే పరికరాలు మరియు ఇతర అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా,రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు పండించిన ధాన్యానికి నిబంధనల ప్రకారం పూర్తి మద్దతు ధర కల్పించి,విక్రయించిన ధాన్యం డబ్బులను సకాలంలో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి.ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని, ఎన్నికల సమయంలో అన్నదాతలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పంట విక్రయాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని వూట్కూరి సత్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపక్షం /పెగడపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ మాడేకర్,పీడీజీ లయన్ చిదురు సురేష్ సహకారంతో రేకుర్తి కంటి వైద్యశాల వైద్య బృందం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది.ఈ శిబిరంలో మొత్తం 120 మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించగా,వారిలో 31 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు.వారికి రేకుర్తి కంటి వైద్యశాలలో ఆపరేషన్లు నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌కు తరలించారు.కార్యక్రమ చైర్‌పర్సన్ డాక్టర్ బత్తుల ప్రదీప్, అధ్యక్షుడు గుండెటీ గంగాధర్, కార్యదర్శి అడువల జ్యోతి, కోశాధికారి పోతు గణేష్,జెడ్పీ తాటిపాముల వినోద్ కుమార్, శంకర్, శ్రీరాముల సుదర్శన్ పాల్గొన్నారు.

వడ్లూరి ప్రవీణ్ కుమార్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

ప్రజాపక్షం /పెగడపల్లి : కాంగ్రెస్ యువ నాయకుడు వడ్లూరి ప్రవీణ్ కుమార్ ప్రజాసేవలు, ప్రజలతో ఆయన కున్న ఆత్మీయ అనుబంధం మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రవీణ్ కుమార్ పెద్దకర్మ కార్యక్రమంలో నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి సర్పంచులు,ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్,సర్పంచులు ఓరువల అరుణ శ్రీనివాస్,సంధి రాజమణి మల్లారెడ్డి, బండారి మణెమ్మ శ్రీనివాస్,జీల రాకేష్ యాదవ్,మోకినపెల్లి గోపాల్, ఇస్లావత్ రమేష్ నాయక్, రాచకొండ ఆనంద్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్, ఉపసర్పంచులు బత్తుల ప్రదీప్, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మూల రామ్ రెడ్డి,తడగొండ కొమురయ్య, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎస్సి వర్గీకరణలో నేతకాని సమాజానికి న్యాయం చేయాలి

ప్రజాపక్షం/ధర్మపురి : ఎస్సీ వర్గీకరణలో నేతకాని సమాజానికి న్యాయం చేయాలని నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత డిమాండ్ చేశారు.నవంబర్ 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'హలో నేతకాని – చలో ఉస్మానియా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ధర్మపురి మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతకాని సమాజ హక్కుల సాధనకు కుల బాంధవులంతా ఐక్యంగా ఉద్యమించాలని, మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దుర్గం రవీందర్ నేతకాని,బోర్లకుంట ప్రభుదాస్,జాడి గంగాధర్,సర్పంచ్ గడ్డి లక్ష్మి రాజన్న,పసుల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుండంపల్లిలో ఫీవర్ క్యాంప్

ప్రజాపక్షం /మల్లాపూర్ ఃఃమండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులచే సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య ఆధ్వర్యంలో గురువారం ఫీవర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు డాక్టర్ వాహిని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల నుంచి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మా నరసయ్య,డాక్టర్ వాహిని సిహెచ్ఓ రామ్మోహన్,కార్యదర్శి కవిత వైద్య సిబ్బంది,తదితరులు ఉన్నారు.

గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖుతుబోదీన్ పాషా

ప్రజాపక్షం/మెట్‌పల్లి ఃఃజిల్లాలో గంజాయి,ఇతర మత్తుపదార్థాల అక్రమ విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా డిమాండ్ చేశారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు,కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,గంజాయి సరఫరాదారులపై పోలీస్, ఎక్సైజ్ శాఖలు చర్యలు తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.గంజాయి రహిత జిల్లా సాధనకు కృషి చేస్తామని,అక్రమ విక్రయాల సమాచారం తెలిస్తే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీ చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ

ప్రజాపక్షం/మెట్‌పల్లి ఃఃమెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సర్పంచ్ గూడూరు తిరుపతి ఉచితంగా నూతన దుస్తులు (యూనిఫామ్‌లు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమం,విద్యాభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రావలిక,ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సలీం,అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి ,లావణ్య,లత, నీరజ, ఉమ,రాధిక,పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనుల వేగం పెంచాలి డిపిఓ

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీపీవో మదన్ మోహన్ సూచించారు.గురువారం పెగడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న జలసిరి పనుల పురోగతిని సమీక్షించి,పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలను గుర్తించేందుకు సర్వే నిర్వహించి,సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే వీవో భవనాల నిర్మాణ పనుల పురోగతి,పెండింగ్ పనులపై సమీక్షించారు.గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్,ఎంపీవో శశి కుమార్ రెడ్డి, ఏపీవో బి.అనిల్ కుమార్,ఏఈలు సంతోష్, జ్యోతి,మండలంలోని సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డివానిపల్లిలో అంగన్‌వాడీ టీచర్ రిక్రూట్‌మెంట్

ప్రజాపక్షం/ఇల్లందకుంట ః ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ రిక్రూట్‌మెంట్ కోసం 8 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. ధరఖాస్తుదారుల లిస్టు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించడం జరిగింది. ఆ లిస్టులో ఉన్నవారు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 16 వరకు ఐసిడిఎస్ కార్యాలయం హుజురాబాద్‌లో సంప్రదించాలని అభ్యంతరాలు తెలుపుట గురించి లిస్టు గ్రామ పంచాయతీ కార్యాలయంలో లిస్టు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన లేఖలను సంబంధిత ఇల్లందకుంట మండల తహసీల్దార్, ఎంపిడివో, గ్రామ సర్పంచ్, సెక్రటరీలకు లిస్టు అందజేయం జరిగిందని సిపిడివో ప్రవళిక గురువారం తెలిపారు.

కొండా లక్ష్మణ్ నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రజాపక్షం / కొత్తపల్లి ః ఈనాడు సీనియర్ జర్నలిస్టు కొండా లక్ష్మన్ మాతృమూర్తి ఈనెల 10న మృతి చెందగా గురువారం హుస్నాబాద్‌లోని ఆయన నివాసానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా లస్మవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లస్మవ్వ మరణానికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట స్థానిక బిజేపి నేతలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

ప్రజాపక్షం / కొత్తపల్లి ః తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్‌జిఎఫ్‌ఐ 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీలకు కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి కృష్ణ గురువారం తెలిపారు. ఇటీవల కేశవపట్నంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో 8వ తరగతికి చెందిన ఈ రక్షిత్ బాలుర అండర్14 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. సమన్వయకర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయులు యస్.రాజు, సాజన్, గౌతమ్, శ్రీనివాస్, అమర్‌లు పాల్గొన్నారు.

బాలికల భద్రతకు షీటీమ్స్ అండ

ప్రజాపక్షం /గన్నేరువరం ః గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన బాల పంచాయతీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, బాలల భద్రత, మానవ అక్రమ రవాణా, సెల్‌ఫోన్ వినియోగంపై కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై మామిడాల సురేందర్ అవగాహన కల్పించారు. ప్రేమ పేరుతో జరిగే మోసాలకు గురి కావద్దని అపరిచితులతో పరిచయాలు పెంచుకోవద్దని విద్యార్థినీలకు సూచించారు. వివరాలను ఇతరులకు పంపకూడదని, ఆన్‌లైన్‌లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.

మహిళా సంఘాల బలోపేతానికి కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు

ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రజాపక్షం / గన్నేరువరం ః గన్నేరువరం మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గన్నేరువరం మండలంలోని గోపాలపూర్, హన్మాజీపల్లి, జంగపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఉంటుందని తూకాల్లో మోసాలకు ఇతర అవకతవకలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. రైతులకు ఏలాంటి



ఇబ్బందులు కలగకుండా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మాతంగి శిరీషఅనిల్, మాజీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి ప్యాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, డైరెక్టర్లు జిల్లా రాజేశ్వరి, దేశరాజు అనిల్, నంది కొండ తిరుపతి రెడ్డి, మైసంపల్లి తిరుపతి, ఇస్కిల్ల ఐలయ్య, జీల లింగం, రెడ్డి రామకృష్ణారెడ్డి, మహమ్మద్ సాదిక్, కుంట హరికృష్ణ, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

'యూనివర్సిటీ పై అసత్య ఆరోపణలు, అవాస్తవాలు నమ్మొద్దు'

యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపెల్లి

ప్రజాపక్షం/కరీంనగర్ ః శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొందరు చేస్తున్న నిరాధార ఆరోపణలను, తప్పుడు ప్రచారాలను విశ్వవిద్యాలయ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తోందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపెల్లి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల పర్యావరణ స్పృహను యాజమాన్యం గౌరవిస్తుందని, అయితే విద్యార్థుల క్రీడా అవసరాల కోసం చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పనను విధ్వంసంగా చిత్రీకరిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయడం తగదని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు మంజూరైన ప్రతిష్టాత్మక సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ గ్రౌండ్ లోకి గుట్టల నుండి ప్రవేశిస్తున్న వర్షపునీరు, మిషన్ భగీరథ ట్యాంకుల నుండి ఓవర్ ఫ్లో అవుతున్న నీటిని నియంత్రించడానికి, మరియు సింథటిక్ ట్రాక్ ఎత్తును పెంచడానికి ఫుట్ బాల్ గ్రౌండ్ నిర్మాణానికి,మరియు చదును చేయడానికి క్యాంపస్‌లోని మట్టిని ఉపయోగించడం జరిగిందని, నీటి సంరక్షణ కోసం ఆ ప్రాంతంలో తవ్వకాలు చేపట్టారని, క్యాంపస్ నుండి ఒక్క ట్రిప్పు మట్టి కూడా బయటకు తరలించబడలేదన్నారు. క్యాంపస్‌లోని కొన్ని చెట్ల కొమ్మలు విద్యుత్ స్తంభాలు, తీగల కింద విపరీతంగా పెరిగి ప్రమాదకరంగా మారాయని, విద్యుత్ ప్రమాదాలు, షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కేవలం ఆ కొమ్మలను మాత్రమే కత్తి



రించి, వ్యర్థాలను క్యాంపస్ బయటకు తరలించడానికి బయట వ్యక్తి కి అప్పగించగా వారు కొన్ని చెట్లను కూడా అక్రమంగా కొట్టి తరలించడం తమ దృష్టికి వచ్చిందని దానిపై అటవీశాఖ అధికారులు విచారణ జరుపుతున్నారని తెలిపారు. చెట్లను నరికివేయడాన్ని విశ్వవిద్యాలయ యాజమాన్యం ఏమాత్రం సహించదని, ఈ విషయంపై ఇప్పటికే అటవీ శాఖ అధికారులు ప్రాంగణాన్ని సందర్శించి విచారణ జరుపుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరికినా మరియు కలపను తరలించినా, బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం పచ్చదనం మరియు జీవవైవిధ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది. ట్రాక్ మరియు డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే, నరికివేసిన చెట్ల స్థానంలో పెద్ద ఎత్తున స్థానిక జాతుల మొక్కలను నాటి పచ్చదనాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను, తప్పుదోవ పట్టించే చిత్రాలను అవాస్తవాలను నమ్మవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా విశ్వవిద్యాలయ అధికారులను సంప్రదించి వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.

మాజీ జెడ్‌పిటిసి పుట్ట మధు మాట్లాడిన తీరు,అభ్యంతరకరం

రాజపూర్ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/రామగిరి ః పుట్టమధుమాట్లాడేటప్పుడు తన స్థాయిని, తనరాజకీయ గతాన్నిగుర్తుంచుకొని మాట్లాడాలి.మంత్రి దుద్దిళ్ళ, శ్రీధర్ బాబు ,శీను బాబు పేర్లు ప్రస్తావించకుండా మీరు ఎప్పుడైనా రాజకీయంగా మాట్లాడారా? మీ రాజకీయ జీవితానికి అవకాశం కల్పించిన నాయకుల గురించి మాట్లాడేటప్పుడు కనీసం సంయమనం పాటించాలి. మీ స్థాయి ఏమిటో, మీ రాజకీయ చరిత్ర ఏమిటో మీకు తెలుసు.మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి.మీ రాజకీయ గతం గురించి రాజాపూర్ ప్రజలకు కొన్ని ప్రశ్నలు ఉన్నాయి!మీరు ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించారని, ఆ తర్వాత మిమ్మల్ని ఓడించారని చెబుతున్నారు. అసలు మీరు చేసిన పనులు ఏమిటి? మీ పాలనలో ప్రజలకు జరిగిన మేలు ఏమిటి? ప్రజలు ఎందుకు మిమ్మల్ని దూరం పెట్టారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీ పాలనలో కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రజలకు తెలియవా? మీ కోసం కష్టపడిన కార్యకర్తలను ఎవరు ఇబ్బందులకు గురిచేశారు? వారిని బెదిరించిన ఘటనలపై సమాధానంచెప్పాలి. జేఎన్టీయూ,లో ప్రైవేట్ సెక్యూరిటీ,లో డ్రైవర్ ఉద్యోగాల విషయంలో డబ్బులు తీసుకున్నారంటూ ప్రజల్లో ఉన్న ఆరోపణలకు మీరు సమాధానం చెప్పాలి. ఈ ఆరోపణల్లో నిజానిజాలు ప్రజలకు వివరించాలి.బీసీల గురించి మాట్లాడే ముందు బీసీ నాయకులు, కార్యకర్తలకు మీ పాలనలో జరిగిన న్యాయం, అన్యాయం గురించి కూడా ఆలోచించాలిప్రజల కోసం పనిచేసే నాయకులను, కార్యకర్తలను వ్యక్తిగత విమర్శలతో కించపరచాలని చూస్తే సహించేది లేదు.ప్రజాస్వామ్య పద్ధతిలో, ఆధారాలతో, బహిరంగంగా మీ ప్రతి విమర్శకు సమాధానం చెబుతాం అని ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లల భాగ్యలక్ష్మి కొమురయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లెల సతీష్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు మాటేటి శ్రీనివాస్, వాడు సభ్యులు పుల్లెల సుజాత ,కన్నురి శేషికుమార్,ఆఫీస్ పుట్ట సంతోష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నురి వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు నామని కొమురయ్య,నంది కుమార్,కాల్వ మహేష్ కుమార్,ఉమానావేనా కుమార్,మాటేటి రాజా మల్లు,నానని కుమార్,తోకల రఘు,తిరుపతి,ఆసీస్,అవినాష్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

శిశుమందిర్‌లో విభాగ్‌స్థాయి సమావేశాలు

ప్రజాపక్షం / కొత్తపల్లి ః కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విభాగ్‌స్థాయి సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి పాల్గొని సమావేశంలో సంబంధిత అంశాలు, విద్యార్థుల సమగ్ర వికాసం, ఆచార్యుల బాధ్యతలు, పాఠశాలల అభివృద్ధి తదితర విషయాలపై విలువైన మార్గదర్శనం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశంలో పాల్గొన్న విద్యావేత్తలతో చర్చించి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల్లో విద్యతోపాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి సద్గుణాలను పెంపొందించడంలో శిశు మందిర్ విద్యా విధానం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కాల సీతారాములు, పాక సత్యనారాయణ, నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, తేళ్ల రాజమౌళి, ఎలగందుల సత్యనారాయణ, బండారి కరుణాకర్, సాంబ శివరావు, కాటం రవీందర్, వివిధ పాఠశాలల ప్రతినిధులు, ఆచార్యులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర రణధీర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాపక్షం/జమ్మికుంట ః ఈనెల 11న కరీంనగర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి ఎస్‌జిఎఫ్ అండర్17 బాలబాలికల సెలక్షన్ నిర్వహించగా ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఇంజం రీతిక, గుర్ల వైష్ణవిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు జిట్టబోయిన శ్రీను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు నవంబర్ 13 నుంచి 15 వరకు మహబూబ్‌నగర్ జిల్లా భగీరథ కాలనీలో జరుగునున్నాయని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను జమ్మికుంట మండల ఎంఈవో మంతని హేమలత, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రజిత, సర్పంచ్ మధుసూదన్, ఉపసర్పంచ్ రాజు యాదవ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. వీరితోపాటు గ్రామంలోని యువత, ప్రజలు విద్యార్థులను అభినందించారు.

జమ్మికుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

అంకుశాపూర్ సర్పంచ్ కుమారస్వామి

ప్రజాపక్షం / జమ్మికుంట ః జమ్మికుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అంకుశాపూర్ సర్పంచ్ కవిడే కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం జరిగిన మండలస్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ జమ్మికుంట మండలంలో ఏర్పడిన కరువు రిత్యా ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రజలకు మార్గం చూపాలని కేవలం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 125 రోజుల పని దినాలను ప్రతి కుటుంబం వినియోగించే విధంగా చూసి ఆ తర్వాత మే వరకు ఇంకో 100 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. అంతేకాకుండా అంకుశాపూర్ నుంచి మడిపల్లి వరకు 30 ఫీట్ల రోడ్డు నిర్మాణంలోని గుంతలను పూడ్చడం, మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ కల్వర్ట్ నిర్మాణం పనులు ఇప్పటికీ చేపట్టలేదని ఈ విషయమై గత సమావేశంలో చర్చించడం జరిగిందని అయినా పనుల్లో జాప్యం ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. తూతూ మంత్రంగా సమావేశం నిర్వహించి పదిలేయడం సరైంది కాదని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని సర్పంచ్ కుమారస్వామి అధికారులను కోరారు.

గుండ్లపల్లి-పాత్తూర్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రజాపక్షం / గన్నేరువరం ః గుండ్లపల్లిపాత్తూర్ మార్గంలో నిలిచిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గునుకుల కొండాపూర్ సమీపంలో రోడ్డు నిర్మాణ పనులను రోడ్లు, భవనాల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్టర్ తిరిగి పనులు ప్రారంభించడం సంతోషకరమన్నారు. గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ ఉత్సాహంగా పనులను పునఃప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రజలకు త్వరితగతిన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులు ఓటు విలువ రాజ్యాంగ విలువలు తెలుసుకోవాలి

ప్రజాపక్షం/తాడ్వాయి: మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎలక్ట్రోరల్ లిటరసీ కమిటీల ఆధ్వర్యంలో ఓటు నమోదు ప్రక్రియ దాని విలువ, రాజ్యాంగం యొక్క విలువల గురించిన అంశాలతో మండల స్థాయి వ్యాస రచన మరియు స్పీచ్ కాంపిటీషన్స్ నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. వ్యాస రచనలో ఇంద్రానగర్ విద్యార్థి ధరమ్ సింగ్, స్పీచ్‌లో కేజీబీవీ విద్యార్థిని ఐశ్వర్య ప్రథమ స్థానం పొందారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి ఇంద్రానగర్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధరలకే బియ్యం విక్రయించాలి

ప్రజాపక్షం/వాజేడు: మండలంలోని నాగారం గ్రామంలో గురువారం కిరాణా దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే బియ్యం విక్రయించాలని, ప్రతి కిరాణా దుకాణం వద్ద బియ్యం ధరలకు సంబంధించిన పట్టికను ఏర్పాటు చేయాలని వాజేడు తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ సూచించారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరళకే బియ్యం అందించాలని, ధరల విషయంలో పారదర్శకత పాటించాలని ఆయన స్పష్టం చెశారు. ఈ తనిఖీల్లో మండల గిర్దావర్ ఎన్. కుమారస్వామి, . శంకర్, పేరూరు మున్వర్ తదిరరులు పాల్గోన్నారు.

వినూత్న ఆలోచనలకు నిపుణుల చేయూత

ప్రజాపక్షం/ములుగుః గ్రామీణ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలుచుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి సూచించారు. గురువారం ములుగులో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన 40 మంది ఆవిష్కర్తలకు నిపుణులు మార్గదర్శనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది విడతల్లో 800కు పైగా ముఖాముఖి సంప్రదింపులు నిర్వహించి, 70 మందికి పైగా స్థానిక మెంటార్లను గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు సోహెల్ ఖాన్, రమేష్‌గౌడ్, అదనపు డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ పాల్గొన్నారు.

పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి: టిఎస్‌యుటిఎఫ్

ప్రజాపక్షం/దేవరుప్పుల: రాష్ట్ర ప్రభుత్వం రెండో పీఆర్సీ అమలులో జాప్యం చేయకుండా వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకుడు బుర్రా రమేష్ డిమాండ్ చేశారు. గురువారం దేవరుప్పుల జెడ్పీపీఎస్‌లో నిర్వహించి మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు నష్టం కలిగించే జీవో 25ను రద్దు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పాఠశాలల్లో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా డి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈ రమేష్, ఉపాధ్యక్షులుగా అంజయ్య, మాధవి, కోశాధికారిగా సుర్విత్, కార్యదర్శులను కూడా ఎన్నుకోవడం జరిగింది.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/తాడ్వాయి: మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీలో సర్పంచ్ కొమరం శైలజ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కాక రంజిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందించాలనే సంకల్పంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి సంఙెమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కడారి శ్రీకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి జాలిగపు జంపన్న, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ తదుతరులు పాల్గోన్నారు.

ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

ప్రజాపక్షం/గూడూరు: గ్రామంలో భూగర్భజలాలను పెంపొందించడంతో పాటు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరించేందుకు గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.గురువారం గ్రామానికి చెందిన గట్టి గొర్ల నాగేష్ షేక్ మున్ని నివాసాల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకాలా చేయడం ద్వారా భూగర్భజలాలను పెంచుకోవచ్చుని తెలిపారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు



గుంతలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇంటి నుంచి బయటకు వెళ్లే నీరు వీధుల్లో నిల్వ ఉండకుండా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. మురుగునీరు నిల్వ ఉండకపోవడంతో దోమల బెడద తగ్గి సీజనల్ వ్యాధుల నివారణకు కూడా దోహదపడుతుందని వివరించారు. గ్రామ ప్రజలందరూ ఈక్రార్యక్రమంలో భాగస్వాములైన తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన ఆదర్శ గ్రామంగా గూడూరును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి ఎంపిఓ సత్యనారాయణ కార్యదర్శి తిరుమల నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి ఎండీ రసూల్ వార్డు సభ్యులు చీరబోయిన కుమార్ ధారవత్ కిషన్ పిల్డ్‌అసిస్టెంట్ సదయ్య తదితరులు పాల్గోన్నారు.

తండా పంచాయతీలకు రెవెన్యూ హోదా కల్పించాలి!

ప్రజాపక్షం/గూడూరు: తండా పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి ప్రతి పంచాయతీకి రూ. కోటి నిధులు విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంతో పాటు గిరిజనుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల స్థాయి నాయకులతో నిర్వహించిన సమావేశంలో వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తండా పంచాయతీలకు ఇఇప్పటికీ పూర్తిస్థాయిలో రెవెన్యూ గ్రామాల గుర్తింపు లభించలేదని దీంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని



తండా పంచాయతీలకు కోటి రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు అటవీ హక్కుల చట్టం కింద జారీ చేసిన హక్కు పత్రాలు పైతం పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారు పుస్తకాలు బ్యాంక్ రుణాలకు ఉపయోగపడుతుండగా మరికొన్ని పుస్తకాలు సంబంధిత అధికారుల వద్ద సరైన విధంగా అమలు కాకపోవడంతో రైతులు రుణాలు పొందలేకపోతున్నారని వివరించారు.ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఆధారంగా బ్యాంక్ రుణాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సభలో గూడూరు మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం కోసం భూసేకరణ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకొనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రాణాలర్పించిన టాను నాయక్ విగ్రహ ప్రతిష్ట అంశాన్ని కూడా కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్నట్లు వెల్లండించారు. ఈకార్యక్రమంలో జగన్ నాయక్ బాలు నాయక్ సుందర్ నాయక్ రెడ్యా నాయక్ శ్రీను నాయక్ హరి నాయక్ వెంకన్న నాయక్ రమేష్ నాయక్ దీవిలాల్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనతోనే పరిపాలనపై సంపూర్ణ అవగాహన



ప్రజాపక్షం/భూపాలపల్లి: విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరిపాలనా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ సూచించారు. విద్యా పర్యటనలో భాగంగా గురువారం చెల్పూర్ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు భూపాలపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవల గురించి విద్యార్థులకు వివరించారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం, సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పౌర సంబంధాల శాఖ పాత్రను డీపీఆర్ఓ శ్రీనివాస్ వివరించారు. జిల్లా కలక్టర్, ఇతర ఉన్నతాధికారుల విధులు, ప్రభుత్వ శాఖల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో సివిల్ సర్వీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.

ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రజా సంక్షేమం, ఆత్మగౌరవమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. మండలంలోని బండనాగారం గ్రామంలో గురువారం పర్యటించిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బూసరాజు పద్మ నూతన నివాసాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పేదలకు సొంతింటి కల మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆ కలను నిజం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహ్మద్ మసూద్, రాములు, నర్సింగరావు, నాయకులు జంగిటి విద్యానాథ్, నరేష్, కార్యకర్తలు, తదితులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/జనగామ : కాంగ్రెస్ యువ నాయకులు, చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చేర్యాల, కొమురవెల్లి, బచ్చన్నపేట, తరిగొప్పుల, మద్దూర్, దూల్మిట్ట, జనగామ పట్టణాల్లో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆయన జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా తన తండ్రి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఉదయం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేర్యాల మార్కెట్‌లో ఆయన జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బచ్చన్నపేటలో జరిగిన మండల పరిషత్ సమావేశంలో పాల్గొన్నారు. కొడ్వటూర్ దేవస్థానంలో ప్రత్యేకంగా మొక్కులు చెల్లించారు. అనంతరం జనగామ పట్టణంలోని తన నివాసంలో అభిమానుల సంక్షంతో తన జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 22వ వార్డు, 30వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వారి ఇంటికి వెళ్లి సంబురాలు జరిపారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడకల కోసం అనేక మంది గ్రామాల నుండి తరలి వచ్చారు. యువ నాయకుడిగా ఉన్న ప్రశాంత్‌రెడ్డి కార్యకర్తల ఆదరణలు పొందడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్య పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రశాంత్‌రెడ్డికి పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి స్వయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.